# షాడో వస్తున్నాడు జాగ్రత్త !



MVS PUBLICATIONS

మధుబాబు

# షాడో వస్తున్నాడు జాగ్రత్త!

*(షాడో స్పై థ్రిల్లర్)*

---

రచన:

మధుబాబు

*© Author*
*© Madhu Baabu*
*This digital book is published by -*

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

## షాడో వస్తున్నాడు జాగ్రత్త!

అసహనంగా వాచి వంక చూసుకున్నారు ప్రధానమంత్రి. అలా వాచీల వంక చూసుకోకపోయినా అదే అభిప్రాయాన్ని తమ కన్నులతో వెలువరించారు డిఫెన్స్, హోం మినిస్టర్లు.

చేతిలో వున్న సిగార్‌ని నోటిలో పెట్టుకోవడం కూడా మరిచిపోయి ద్వారం వైపే చూస్తున్నారు కులకర్ణి.

ఉన్నట్లుండి గొంతు సవరించుకున్నారు డిఫెన్స్ మినిస్టర్ "ఏమిటిది మిస్టర్ కులకర్ణీ? పంక్చుయాలిటీ అనే మాటకు అర్థం మీ ఏజెంట్లు మర్చిపోయినట్లు కనిపిస్తోంది!'!!విసుగ్గా అన్నారు అసహనంగా అటూ ఇటూ కదులుతూ.

కందిపోయింది కులకర్ణి గారి ముఖం. సిగార్‌ని యాష్ ట్రేలో పడవేసి విసురుగా అందుకున్నారు టేబిల్ మీద ఉన్న ఫోన్‌ని.

క్షణంలో వచ్చింది అవతలి నెంబర్‌కి కనెక్షన్. “యస్ బాస్!” అంటూ వినవచ్చింది సులోచన కంఠం.

"సులోచనా! వేరీజ్ దట్ బ్లడీ ఫూల్? పది గంటలకల్లా యిక్కడ వుండాలని కబురు చేశావా, లేదా?"

"రాజు తొమ్మిది గంటలకే బయలు దేరాడు బాస్! ఇంకా రాలేదా?" ఆశ్చర్యంగా అన్నది సులోచన.

చటుక్కున ఫోన్ పెట్టేశాడు కులకర్ణి.

సమ్ థింక్ యీజ్ రాంగ్ !!

పంక్చువాలిటీని మెయింటైన్ చేసే మనిషి షాడో. అప్పుడప్పుడు అసలు ఆ మాటకు అర్థం తెలియనట్లే ప్రవరిస్తాడు. అందులో సందేహం ఏమీ లేదు. కాని తొమ్మిది గంటలకే బయలు దేరిన వాడు పదిన్నర అయినా రాకపోవటానికి కారణం ఏమిటి?

"వాట్ హేపెన్డ్ కులకర్ణీ?" ఆయన అంతరంగంలో చెలరేగుతున్న భావాలను గ్రహించి ఆత్రుతగా అడిగారు హోమ్ మినిస్టర్.

సులోచన మాటల్ని రిపీట్ చేశారు కులకర్ణి.

"డోన్ట్ టెల్ మీ ఆల్ దీజ్ థింగ్స్. తొమ్మిది గంటలకే బయలుదేరిన మీ ఏజెంట్ యింకా రాకపోవటానికి మీరు అనుకుంటున్నవేవీ కారణాలు కావు. నడివీధిలో మనుష్యుల్ని వెంటాడి. అత్యాచారాలు జరిపే అలవాటు, అటువంటి అల్లకల్లో ల పరిస్థితులు మనదేశంలో లేవు. మీ ఏజెంట్ ఎక్కడో షికార్లు చేస్తు ంటాడు. సభ్యత సంస్కారం అంటే తెలియని వారికి లేనిపోని అధికారాలు యిస్తే యిదిగో యిలాగే వుంటుంది." వ్యంగ్యంగా వెలుపలికి వచ్చాయి డిఫెన్స్ మినిస్టర్ గారి మాటలు.

పదునైన బాకుల్లా సూటిగా వచ్చి కులకర్ణి గారి గుండెకు తగిలాయవి. ఎరుపు జీరలను పులుముకున్నాయి ఆయన నేత్రాలు. పట్టరాని ఆవేశంతో కంపించటం ప్రారంభించాయి చేతులు.

చివ్వున తలయెత్తి ఏదో అనబోయాడు. అదే సమయంలో తెరుచుకున్నాయి – ఆ గది తలుపులు. చెదిరిన జుట్టు ముఖం మీదికి వాలుతుండగా- లోపలికి వచ్చాడు షాడో.

“అరగంట ఆలస్యంగా వస్తు న్నాను. దయచేసి మన్నించాలి” అంటూ వచ్చి కులకర్ణి గారి పక్కన కూర్చున్నాడు.

“రాజు! ఎందుకింత ఆలస్యం?” చిరునవ్వుతో ప్రశ్నించాడు హోమ్ మినిస్టర్.

“దారిలో కారు కొంచెం ట్రబుల్ యిచ్చింది సార్. టాక్సీలు కూడా దొరకలేదు.”

“టాక్సీలు దొరక లేదా? లేక నీ గర్ల్ ఫ్రెండ్స్ విడిచి పెట్టలేదా?” మరో వాగ్బాణాన్ని వదిలారు డిఫెన్స్ మినిస్టర్.

నొసలు ముడివేస్తూ కులకర్ణిగారి వైపు చూశాడు షాడో.

“నడివీధిలో వెంటాడి, అత్యాచారాలు జరిపే అలవాటు, అటువంటి అల్లకల్లోల పరిస్థితులు మనదేశంలో లేవు. లేని

పరిస్థితులను వున్నట్లు కల్పించి వాటి ఫలితాలను పదిరెట్లు పెద్దవి చేసి చూపించటానికి ఏర్పాటు చేయబడింది సి.బి.ఐ. దాని ఏజెంట్లు సభ్యతా సంస్కారాలకు అర్థం తెలియని మూర్ఖులు. పదిగంటలకు యీ సమావేశానికి అటెండ్ కావాలని చెప్పితే, తొమ్మిది గంటలకే బయలుదేరిన నా ఏజెంట్ ఈ గంటన్నరసేపు గర్ల్‌ఫ్రెండ్స్ తో ఆటలాడి వచ్చినందుకు ప్రత్యక్ష నిదర్శనం చూడండి..." అంటూ విసురుగా షాడో భుజాన్ని పట్టుకొని అతని టెరీన్ కోటును ప్రక్కకు లాగాడు కులకర్ణి.

"మైగాడ్ కులకర్ణీ! ఏమిటిది?" ఆత్రుతగా అంటూ కుర్చీలోంచి లేచారు హోమ్ మినిస్టర్.

అంతవరకూ నిశ్చలంగా మౌనంగా కూర్చున్న ప్రధాన మంత్రి వదనంలో ఆందోళన చ్ఛాయలు వుద్భవించాయి.

రక్తసిక్తమై వుంది షాడో కుడి భుజం. పదునైన కత్తితో చీరినట్లు చిరిగి పీలికలలై వుంది అతని షర్టు ముందరి భాగం.

"డాక్టర్ దగ్గిరికి పోతే ఆలస్యం అవుతుందని. అలాగే వచ్చిన మూర్ఖుడు యితను. పంక్చువాలిటీ అనే మాటను గురించి తెలియని అడవి మనిషి" డిఫెన్స్ మినిస్టరు వంక చూస్తూ పట్టిపట్టి అన్నారు కులకర్ణి.

టేబిల్ మీద కాలింగ్ బెల్ నొక్కి తమ పర్సనల్ సెక్రటరీని పిలిచారు ప్రధానమంత్రి. వెంటనే డాక్టర్ ని పంపించమని ఆదేశించి షాడో వైపు చూశారు.

"ఇక్కడికి వస్తుండగా ఒక కారు నన్ను షాడో చేయటం ప్రారంభించింది. దానికి స్లిప్ యిద్దామనుకుంటుండగా మరో రెండు కార్లు ఎదుటినుంచి వచ్చి ఎటాక్ చేశాయి." ముక్తసరిగా జరిగిన విషయాన్ని వివరించాడు షాడో. జరిగిన గొడవలో అది పదోవంతు కూడా లేదన్న సంగతి కొట్టవచ్చినట్లు కనిపిస్తూనే వున్నది అక్కడి వారందరికి.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=348